రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మడూర్ విద్యార్థి

వాలీబాల్‌కు ఎంపికైన అరవింద్

చిన్నశంకరంపేట, అక్టోబర్ 21: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మడూర్ జడ్పీ హెచ్ఎస్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి అరవింద్ ఎంపికయ్యారని హెచ్ఎం ఎం.రవీందర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు అల్లి నరేశ్ తెలిపారు. ఈనెల 28 నుంచి 30 వరకు పెద్దపల్లిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

వెల్దుర్తి, అక్టోబర్ 21: పొలానికి ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెకు తగిలి రైతు అక్కడి కక్కడే మృతి చెందిన ఘటన యశ్వంతరావుపేటలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. రాసుపల్లి కిషన్(55) అడవి పందులు, పశువుల రక్షణ కోసం తన పొలానికి కంచె వేసి విద్యుత్ షాక్ ఏర్పాటు చేశాడు. సోమవారం ఉదయం పొలం వద్దకు వెళ్లిన రైతు కిషన్ ఇనుక కంచెకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. శంకర్ కుమారుడు వెళ్లి చూడగా తండ్రి పొలంలో పడి ఉన్నాడు. ఈ విషయాన్ని కుటుంబసభ్యులు, గ్రామస్తులు, పోలీసులకు తెలుపడంతో ఘటనా స్థలానికి వెళ్లి పంచనామా చేసి, పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ దవాఖానకు తరలించారు. మృతుడికి భార్య స్వరూప, కొడుకు వంశీ ఉన్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

రమేశ్ (ఫైల్)

నిజాంపేట, అక్టోబర్21: ఆర్థిక ఇబ్బందులు తాళలేక చెట్టుకు ఉరేసుకుని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజాంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్లపూర్ గ్రామానికి చెందిన బోయిని రమేశ్ (35)కు భాగ్యలక్ష్మికి 13 ఏండ్ల క్రితం వివాహమైంది. ముగ్గురు కూతుర్లు. రమేశ్ కూలీ పని చేస్తే వచ్చిన డబ్బులు కుటుంబ పోషణకు సరిపడేవి కావు. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులో బాధపడుతున్న రమేశ్ జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లి పోయి కల్వకుంట గ్రామ శివారులో రోడ్డు పక్కన చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

రోడ్డును బాగుచేయండి

అల్లాదుర్గం, అక్టోబర్ 21: అల్లాదుర్గం చౌరస్తా నుంచి గ్రామంలోకి వచ్చే రోడ్డును బాగు చేయించాలని నియోజకవర్గం సాధన సమితి అధ్యక్షుడు బ్రహ్మం ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, బాగు చేయించాలని కోరారు.

మత్తు పదార్థాల నివారణపై అవగాహన

రామాయంపేట, అక్టోబర్ 21: మత్తు పదార్థాలు తీసుకోవడంతో అనర్థాలు వస్తాయని, వీటివల్ల ప్రాణనష్టం కూడా సంభవించే అవకాశం ఉంటుందని మానసిక వైద్య నిపుణురాలు దుర్గ పేర్కొన్నారు. సోమవారం రామాయంపేట సీహెచ్‌సీలో రోగులు, వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. వీటివల్ల అనేక రకాలుగా వ్యాధులు వస్తాయని, మనం తీసుకునే ఆహారంలో లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. సీహెచ్‌సీ వైద్యుడు లింబాద్రి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 21: జిల్లా కేంద్రంలో కరెంట్ స్తంభాలు, విద్యుత్ తీగల మరమ్మతు కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ నవీన్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ద్వారకానగర్, ఎర్రోళ్ల బస్తీ, నల్లపోచమ్మ కాలనీలో మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజలు సహకరించాలని కోరారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

పాపన్నపేట, అక్టోబర్21: అప్పులు తీర్చలేక ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన పాపన్న పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాత లింగాయిపల్లిలో జరిగింది. ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం.. కమ్మరి లింగం చారి(36) హైదరాబాద్‌లో మేస్త్రి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. దసరా పండగ కోసం గ్రామానికి వచ్చినప్పటి నుంచి అక్కడే ఉన్నాడు. పని సరిగా లేక అప్పులు ఎక్కువయ్యాయి. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి. దీంతో లింగం అప్పులు తీర్చే విషయంలో బాధపడుతూ ఉండేవాడు. సోమవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి అన్న సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వరికి రూ.500 బోనస్ ఇవ్వాలి

వెల్దుర్తి: మాసాయిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

- కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

వెల్దుర్తి, అక్టోబర్ 21: సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం వెల్దుర్తి, మాసాయిపేటతో పాటు చర్లపల్లి, నాగ్సాన్‌పల్లి గ్రామాల్లో పీఏసీఎస్, బొమ్మారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో లబ్ధికోసం అధికారం పొందడానికి రేవంత్‌రెడ్డి వరికి రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించి, అధికారం రాగానే సన్న వడ్లకే ఇస్తామని మాట మార్చారన్నారు. వరి కోతలు ప్రారంభమయ్యాయని, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలన్నారు. తాలు యంత్రాలు, టార్పల్లు అందించాలని, హామీలను తగినంతగా ఏర్పాటు చేసి ధాన్యం తూకం త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. లారీలు ఏర్పాటు చేసి రైస్‌మిల్లులకు ధాన్యం వెంటవెంటనే పంపించాలని సూచించారు. అకాల వర్షాలు పడుతున్నందున కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని, రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. మాసాయిపేటకు చెందిన సంధ్యకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.17 వేల చెక్కును ఆమె కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమాలలో పీసీసీ కార్యదర్శి రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, ఉపాధ్యక్షుడు మురళి, తహసీల్దార్లు జ్ఞానజ్యోతి, కృష్ణ, ఎంపీడీవో ఉమాదేవి, ఏవోలు సీతారామారావు, ఝాన్సీ, సంఘం డైరెక్టర్లు, నాయకులు రైతులు పాల్గొన్నారు.



నిజాంపేట: బచ్చురాజ్‌పల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

కొల్చారంలో..

కొల్చారం, అక్టోబర్ 21: కొల్చారం మండలంలో కొల్చారం, అంసానిపల్లి, వెంకటాపూర్, పోతంశెట్టి పల్లి, వరిగుంతం, చిన్న ఘనాపూర్, సంగాయి పేట, రంగంపేట, ఎనగండ్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

నిజాంపేటలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

నిజాంపేట, అక్టోబర్ 21: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. నిజాంపేట మండలంలోని బచ్చురాజ్‌పల్లి, రజాక్‌పల్లి, కల్వకుంట, వెంకటాపూర్(కె) గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. దళారుల చేతిలో మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఏపీఎం రాములు, ఏవో సోమలింగారెడ్డి, మాజీ ఎంపీపీ సిద్ధిరాములు, కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి, కాస రాజేశం, సీఈవో గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మల్లేశం, నాయకులు మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ముత్యంరెడ్డి, సుప్రభాతరావు, రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, నసీరోద్దీన్, మహేందర్, రమేశ్, వినోద్‌నాయక్, వెంకటేశం, అజయ్, భాస్కర్, మసూద్, వెంకటేశం, రాంచందర్ నాయక్, మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

కొల్చారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

చేగుంటలో..

చేగుంట, అక్టోబర్21: చేగుంట మండలం ఇబ్రహీంపూర్ సొసైటీ పరిధిలోని మక్కరాజిపేట, ఇబ్రహీంపూర్‌లో కొనుగోలు కేంద్రాలను ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి ప్రారంభించారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, అక్టోబర్ 21: మండలంధిలోని రుద్రారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏపీయం లక్ష్మీనారాయణ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.

చేగుంట: ఇబ్రహీంపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి

చిన్నశంకరంపేట: రుద్రారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐకేపీ ఏపీయం లక్ష్మీనారాయణ



వెల్దుర్తితో బాధిత కుటుంబ సభ్యుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

రైతులను నిండాముంచిన కాంగ్రెస్

- రూ.15 వేల రైతుభరోసా అని.. చేతులెత్తేసింది
- వరికి రూ.500 బోనస్ అని మాటతప్పింది
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

వెల్దుర్తి, అక్టోబర్ 21: మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకి అని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని ప్రకటించిన రైతుభరోసాను వానకాలం పంటకు ఇవ్వమని మంత్రి తుమ్మల ప్రకటనపై సోమవారం వెల్దుర్తిలో రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ధర్నాలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ఎకరాకు రూ.10 వేలు ఇస్తే తాము రూ.15 వేలు ఇస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రైతులను మోసం చేసిందన్నారు. పంట పెట్టుబడి సాయం ఇప్పటికి రెండుసార్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం, వానకాలం పంటకు లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చావు కబురు చల్లగా చెప్పారన్నారు. డిసెంబర్ 9న ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి 35శాతం మందికి కూడా చేయలేదన్నారు. బీఆర్ఎస్ మండలాల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తోటనర్సింలు, అశోక్‌గౌడ్, శంకర్‌రెడ్డి, సత్యంగౌడ్, నర్సింలు, సత్యనారాయణగౌడ్, శాఖారం శ్రీను, శ్రవణ్, సిద్దిరాంలు, పాండురంగం, మహేందర్, వెంకట్‌రెడ్డి, మైసయ్య, కిష్టారెడ్డి, నాగరాజు, పవన్, శ్రీను నాయక్, బాలేశ్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



వెల్దుర్తి: సీఎం రేవంత్‌రెడ్డి దిషిబొమ్మను దగ్ధం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, పాల్గొన్న ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

బూటకపు హామీల రేవంత్ రాజీనామా చేయాలి

కొల్చారం, అక్టోబర్ 21: బూటకపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతుభరోసాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కొల్చారం బస్టాండ్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రైతుభరోసా నిధులు విడుదల చేయాలని నినాదాలు చేస్తూ సీఎం రేవంత్ దిష్టి బొమ్మను దహనం చేశారు.

కొడిపల్లి మండల కేంద్రంలో..



కొల్చారం: రైతుభరోసా విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కౌడిపల్లి, అక్టోబర్ 21 : కౌడిపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామగౌడ్ ఆధ్వర్యంలో ధర్నా , రాస్తారోకో చేశారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట, అక్టోబర్ 21: కాంగ్రెస్ ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం రైతుభరోసా వేసే వరకు వదిలేదిలేదని బీఆర్ఎస్ నాయకులు, రైతులు అన్నారు. శివ్వంపేటలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణాగౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్-తూప్రాన్ ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో చేశారు. రైతుభరోసా ఎగ్గొట్టిన రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

శివ్వంపేటలో నిర్వహించిన ధర్నాలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేస్తున్న రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు

కౌడిపల్లి బస్టాండ్ సమీపంలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

తూప్రాన్‌లో నిర్వహించిన ధర్నా, రాస్తారోకోలో పాల్గొన్న ఎఫ్‌డీసీ మాజీ వైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి

ఆరోగ్య సమగ్ర సమాచారం నమోదు చేయాలి

- కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, అక్టోబర్ 21(నమస్తే తెలంగాణ): పొరపాట్లకు తావు లేకుండా సమగ్ర ఆరోగ్య సమాచారం నమోదు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆశలకు ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయ సమావేశ హాలులో కుటుంబ సంక్షేమ శాఖ రూపొందించిన ఆశ కార్యకర్తల దిన చర్యల రికార్డు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ రికార్డ్‌ను ప్రతి ఆశ కార్యకర్తకు అందిస్తామన్నారు. ప్రజల దీంతో ఆశల పని సులభతరం అవుతుందని, సమగ్రమైన మార్గదర్శకాలను అందిస్తుందన్నారు.

జిల్లాలో ఏఐఎస్ అధికారుల పర్యటన

జిల్లాలో ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల గ్రామస్థాయి పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. 8 రోజుల పర్యటనకు వచ్చిన అధికారుల బృందంతో ఐడీవోసీ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. మొదటి ఐదు రోజులు గ్రామస్థాయి పర్యటన, మిగతా మూడు రోజులు అర్బన్ ఏరియాల్లో పర్యటించనున్నారు. మనోరాబాద్ మండలం కూచారం, తూప్రాన్ మండలం మల్కాపూర్, నర్సాపూర్ పరిధిలో అవంచ, రామాయంపేటలో డి.ధర్మారం గ్రామాల్లో పర్యటించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ఆశ కార్యకర్తల పుష్కకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

అమలుచేస్తున్న పథకాలపై అవగాహన పెంపొందించుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రీజినల్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ శంకర్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నవీన్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, ట్రైనీ 26 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, తూప్రాన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్ఞానేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ మంగమ్మ, ఆశలు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ

జిల్లాలో ఓటర్ జాబితా సవరణ ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. మెదక్ కలెక్టరేట్‌ను కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.

ట్రైనీ అధికారులకు ఘన స్వాగతం

నర్సాపూర్, అక్టోబర్21: ఆవంచ గ్రామాన్ని ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్‌వోస్ అధికారులు సందర్శించారు. వారికి బతుకమ్మలతో, విద్యార్థులతో ఎంపీడీవో మధులత ఘనంగా స్వాగతం పలికారు.

రైయిలాపూర్‌లో ఐఏఎస్ శిక్షణ అధికారులు

కౌడిపల్లి, అక్టోబర్ 21: రాయిలాపూర్‌లో శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సందర్శించారు. రాష్ట్రం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పనితీరుపై అవగాహన పెంపొందించుకోవానికి పర్యటించనున్నారు.

డీ.ధర్మారంలో ట్రైనీ ఐఏఎస్‌ల సందర్శన

రామాయంపేట, అక్టోబర్ 21: డి.ధర్మారం గ్రామంలో ట్రైనీ ఐఏఎస్‌లు అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ దవాఖానలు తదితర శాఖలను సందర్శించి వివరాలు సేకరించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పాపన్నపేట, అక్టోబర్ 21: ఏడుపాయల వనదుర్గామాత ఆలయం వద్ద హరిత హోటల్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. తెలుపురంగు చొక్కా ధోతీ ధరించి సుమారు 65 నుంచి 70 ఏళ్ల వయస్సున్న గుర్తు తెలియని అనారోగ్య స్థితిలో ఉన్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకుని చికిత్స నిమిత్తం 108లో మెదక్ జిల్లా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. నాగ్సాన్‌పల్లి పంచాయతీ కార్యదర్శి దుర్గాభవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



చిన్నశంకరంపేట, అక్టోబర్ 21: మండలంలోని ఖాజాపూర్‌లో ఇద్దరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఖాజాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల శ్యామల, సరితకు చెక్కులు అందించారు. వారు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భిక్షపతి, మహ్మద్ అక్బర్ పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే

శివ్వంపేట, అక్టోబర్ 21: చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ కిషన్‌రావు నూతన గృహప్రవేశానికి సోమవారం మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి హాజరయ్యారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణాగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యుడు మన్సూర్, మాజీ సర్పంచ్ బాలమణీ నరేందర్, మాజీ ఎంపీటీసీ నువ్వుల దశరథ, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నర్సింగరావు, రాంచందర్‌రావు ఉన్నారు.

జిల్లాలో 497లో 235 కేంద్రాలు ప్రారంభం

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్, అక్టోబర్ 21 (నమస్తే తెలంగాణ): జిల్లాలో 497 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కలెక్టర్ చాంబర్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 89 సన్న ధాన్యం, 408 దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఇప్పటివరకు 235 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో గోదాముల్లో ధాన్యం నిల్వ పూర్తిగా పౌర సరఫరాల సిబ్బందితో నిర్వహించే అవకాశం ఉన్నదన్నారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాల ప్రకారం కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం శుభ్రపరచాలని రైతులకు ముందే తెలియజేయాలని ఆదేశించారు.

అందరికీ పంట రుణమాఫీ వర్తించాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

రామాయంపేట, అక్టోబర్ 21: ప్రభుత్వం రుణమాఫీని వెంటనే వర్తింప జేయాలని కోనాపూర్ రైతులు సొసైటీ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా, నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని కోనాపూర్ గ్రామంలో 400 మంది రైతులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో 400 మంది సొసైటీలో సభ్యులుగా ఉంటే కేవలం 30శాతం మందికే రైతురుణమాఫీ అయ్యిందన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు.

అమరుల ఆశయాల సాధనకు కృషి చేయాలి

- కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, ఎస్పీ, సిబ్బంది

రక్తదానం చేస్తున్న ఎస్పీ

మెదక్ అర్బన్, అక్టోబర్ 21: అమరుల ఆశయాలు సాధనకు కృషి చేయాలని కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో అమర వీరుల స్థూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలీసులు ప్రాణాలకు తెగించి ఎన్నో త్యాగాలు చేస్తారన్నారు. శాంతి భద్రతల విషయంలో వారి జీవితాలను ప్రజలకు అంకితం చేస్తున్నారని కొనియాడారు. జిల్లా పరిధిలో విధి నిర్వహణలో వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాలకు మానసిక బలాన్ని అందించడమే పోలీస్ అమర వీరులకు అదించే నిజమైన నివాళి అన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో ఎస్పీ, అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ రక్తదానం చేశారు.

అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి: ఎస్పీ

మెదక్ అర్బన్, అక్టోబర్ 21: అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

పాపన్నపేట, అక్టోబర్ 21: అమరుల త్యాగాలు వెలకట్టలేనివి ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్‌స్టేషన్లో అమరుల స్థూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు బస్వరాజ్, ప్రవీణ్, నర్సింలు వెంకటేశ్, చింటూబాయి ఉన్నారు.

ఐటీఐలో ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 21: మెదక్‌లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఖాళీగా ఉన్న డ్రాప్ట్‌మెన్ సివిల్ 13 సీట్లు, కొపా ట్రేడ్ 8 సీట్లకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు https://iti telangana govin వెబ్‌సైట్ ద్వారా ఈనెల 30వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆప్‌లోడ్ చేసి కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, అ